# కర్నూలు । నంద్యాల వార్త

14 ఫిబ్రవరి , 2024 బుధవారం పేజీలు 4


## గిరిజనుల అభ్యున్నతే ధ్యేయం

**- రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్**



**నంద్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ప్రతినిధిః** రాష్ట్రంలోని గిరిజనుల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆ ంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం నంద్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటవీ ప్రాంతాల్లో నివసించే గిరజనుల చైతన్యమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. రాష్ట్రంలో ఎన్నడు లేనివిధంగా ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటుచేసి గిరిజనుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తుందన్నారు. విద్య వైద్య రంగాల్లో అనేక సంస్కరణలు చేసిన ప్రభుత్వం గిరిజనులకు మౌలిక సదుపాయాల కల్పనలో పెద్దపీట వేసిందన్నారు. మునుపెన్నడు లేనివిధంగా గిరిజనుల భూ యజమానుల హక్కుల కోసం ఆర్ఓఎఫ్ఆర్‌ను ప్రవేశపెట్టి గిరిజనులను యజమానులుగా తయారుచేసిన ఘనత సిఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. అంతేకాకుండా పదవుల్లో పనుల్లో 50శానికి పైగా రిజర్వేషన్‌లు కల్పించి నాయకులుగా తీర్చిదిద్ది సామాజిక న్యాయం చేశారన్నారు. గత ప్రభుత్వంలో గిరిజనాభివృద్ధికి ఐదు సంవత ్సరాల కాలంలో రూ.5 వేల కోట్లు వెచ్చిస్తే నేడు రూ.20 వేల కోట్లకు పైగా నిధులను వెచ్చించిందన్నారు. ఈసమావేశంలో జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్, జాతీయ ఉపాధ్యక్షుడు మల్లిఖార్జున నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవినాయక్, విద్యార్థి విభాగం రాయలసీమ ఇంచార్జీ రవీంధ్ర నాయక్, గిరిజన సంక్షేమశాఖాధికారి ఉశేనయ్య, సోషల్‌మీడియా ఇంచార్జీ హను మంతునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ రాత పరీక్షల.. తేదిల విడుదల..!

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 13, ప్రభాతవార్తః** రాష్ట్రంలో వివిధ ఉద్యోగ రాతపరీక్షలను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రాత పరీక్ష తేదిలను ప్రకటిం చింది. గ్రూప్-2 సర్వీసు 897 ఉద్యోగాలకు ఈనెల 25న ప్రిమిలీనరీ పరీక్షలు, స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ జిడి కానిస్టేబుల్ ఉద్యోగాలు 26,146 పోస్టులకు ఈనెల 20, మార్చి 12న పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. గ్రూప్-1 సర్వీసు 81 పోస్టులకు మార్చి 17న ప్రిలిమీనరీ పరీక్షలు ఉంటాయి. ఏపీటెట్ పరీక్షకు ఈనెల 18 వరకు ధరఖాస్తులు స్వీకరిస్తారని ఈనెల 27న మార్చి 9న పరీక్షలు జరుగుతాయన్నారు. ఏపీ డిఎస్సీ 6100 పోస్టులకు ఫిబ్రవరి 22 వరకు ధరఖాస్తులు స్వీకరిస్తారని, మార్చి 15న, మార్చి 30న రాష్ట్రవ్యాప్తంగా పరీక్షలు జరుగుతాయన్నారు. పాలిటెక్నిక్ లెక్చరర్ 99 పోస్టులకు ఫిబ్రవరి 18లోపల ధరఖాస్తు చేసుకోవాలని ఏప్రిల్ 15న పరీక్షలు ఉంటాయన్నారు. ఉప విద్యాశాఖాధికారి 38 పోస్టులకు ఏప్రిల్ 13న ప్రిలిమినరీ పరీక్ష ఉంటుందన్నారు. ఇంజనీర్ పోస్టులకు ఫిబ్రవరి 19 లోపల ధరఖాస్తు చేసుకోవాలని జూనియర్ లెక్చరర్‌ల 47 పోస్టులకు ఫిబ్రవరి 20లోపల ధరఖాస్తు చేసుకోవాలని డిగ్రీ లెక్చరర్ 240 పోస్టులకు ఏప్రిల్‌లో పరీక్షలు ఉంటాయని, సియుఈటి పిజి పరీక్షలు మార్చి 11న, 28న నిర్వహిస్తారని ఏపీపీఎస్‌సి అధికారులు ఉత్తర్వులు జారీచేశారు.

## భారతిదేవి.. మన్నించు..!

- నేడు నల్లమలలో వెలసిన భారతమ్మ జన్మదిన వేడుకలు
- ట్రాఫిక్ జామ్ నియంత్రించేందుకు 2కి.మీ దూరంలో ప్రయాణం
- శివపురం చెంచు గూడెం నుంచి కొలనుభారతి వరకు ఆర్‌టిసి బస్సులు
- ప్రతి భక్తుడు తప్పని సరిగ్గా రూ.10చార్జీ చెల్లించాల్సిందే
- పంచాయతీ రాజ్‌శాఖ ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మత్తుల పనులు

2లో



**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతో ప్రసద్ధి గాంచిన చదువుల తల్లి సరస్వతి దేవి జన్మదిన వేడుకలకు అధికారులు, పాలకులు నిర్లక్ష్య దోరణి వీడడం లేదని చెప్పవచ్చు. వసంత పంచమి వేడుకలకు నామమాత్రపు చర్యలు తీసుకోని తాత్కాలికమైన పనులను ఒకరోజులోనే ప్రారంభించారు. గత రెండు వారాల నుంచి వసంత పంచమి వేడుకలను ఇతర రాష్ట్రాలకు చాటి చెప్పే విదంగా గొప్పగా చేసేందుకు అధికారుల నిధులు కరువైయ్యాయని చెప్పవచ్చు.**

**ఆత్మకూరు ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** నేడు నంద్యాల జిల్లా నందికొ ట్కూరు నియోజకవర్గం కొత్తపల్లి మండలంలోని కొలనుభారతి పుణ్యక్షేత్రంలో వసంత పంచమి వేడుకలను ఏర్పాటు చేసేందుకు అభివృద్ది పనులను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. గతంలో ఎన్నడు లేని విదంగా ఒకరోజు లోనే అభివృద్ధి పనులు చేసిన చరిత్ర నిలచిందని చెప్పవచ్చు. పంచాయతీ రాజ్‌శాఖ ఆధ్వర్యంలో తాత్కాలికంగా మట్టి రోడ్డుపై చిప్స్ కంకరను తోలి వాటిపై వాటర్ ట్యాంకర్‌తో నీటిని తడుపుతూ వెళ్తూన్నారు. దీనిపై ట్రాఫిక్ నియంత్రించేం దుకు రోడ్డు రోలర్‌ను తిప్పాల్సి ఉంది. అమ్మవారి జన్మదిన వేడుకలకు అన్ని తాత్కాలిక పనులను చేపట్టడం జరుగు తుంది. 8వేల నుంచి 10వేల మంది భక్తాదులకు కేవలం మూడు మరుగుదొడ్లు, నాలుగు స్నానపు గదులను మాత్రమే నియమించారు. ప్రస్తుతం అమ్మవారి క్షేత్రాభివృద్దిలో పాలకులు, అధికారులు చేసిన నిర్లక్ష్యానికి తాత్కాలిక పనులే నిదర్శనమని చెప్పవచ్చు. ట్రాఫిక్ జామ్ నియంత్రించేం దుకు ప్రత్యేక చొరవ.. గత సంవత్సరాలలో వసంత పంచమి వేడుకలకు అమ్మ వారి పుణ్యక్షేత్రం సమీపంలోనే భక్తాదులకు వాహనాలు నిలుపుకునేందుకు కావాల్సినంత స్థలం ఉన్నప్పటికి పోలీసు, అటవీశాఖ అధికారుల ఆదేశాల మేరకు ట్రాఫిక్ జామ్ నియంత్రణ చేపట్టేం దుకు శివపురం చెంచు గూడెం లోనే వాహనాలను నిలపి అక్కడి నుంచి 4 ఆర్‌టిసి బస్సులను తిప్పడం జరుగుతుంది. ఈ బస్సులో ప్రయాణిం చేభక్తాదులు రూ.10 చార్జీ చెల్లించాల్సి ఉంది. ఇతర రాష్ట్ర లనుంచి గ్రామీణ ప్రాంతాలు, పట్టణాల నుంచి అక్షరబ్యాసం కోసం వచ్చే..





## వలరనబుల్ మ్యాపింగ్ రిపోర్టులు ఇవ్వండి

**- జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు**



**నంద్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త ప్రతినిధిః** రాబోయే సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు వలం నబుల్ మ్యాపింగ్ రిపోరు ట-2 ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులను అదేశించారు. మంగళవారం వర్చువల్ విడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సమర్థత నిర్వహణపై నోడల్ అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసంరద ్బంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో రాబోయే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల (వలరనబుల్ మ్యాపింగ్) రిపోర్టులు సమర్పించాలని రిటర్నింగ్ అధికారులు, పోలీస్ అధికారులను అదేశించారు. ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను పరిగణలోకి తీసుకొని వలరనబుల్ మ్యాపింగ్ రిపోర్టులు సిద్దం చేసి పంపాల న్నారు. ఎన్నికలకు సంబంధించిన అన్నిరకాల బృందా లకు ఈనెలాఖరులోగ అన్ని శిక్షణలు పూర్తిచేయాలని అదేశించారు. పెండింగ్‌లో ఉన్న అన్నిరకాల ఫారాలను వెంటనే పూర్తిచేసి అర్హులైన వారిని ఓటర్ల జాబితాలో నమోదు చేయాలన్నారు. అయా బృందాలు నిర్వహించాల్సిన విధులపై సమగ్ర అవగాహన కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని అదేశించారు.

## పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేసిన సబ్‌కలెక్టర్



**ఆదోని రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కపటి, పెసలబండ, సుల్తానపురం, మంత్రి కి గ్రామాల్లోని పోలింగ్ పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారి/సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ మంగళవారం తనిఖీ చేశారు. ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండ తాగునీరు ,విద్యుత్ తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈయన వెంట తహశీల్దార్ హసీనా సుల్తానా, రెవెన్యూ సిబ్బంది వున్నారు.

## రైతాంగాన్ని ఆదుకోవడంలో బిజెపి ప్రభుత్వం విఫలం

**- డాక్టర్ స్వామినాథన్ కమీషన్ సిఫారసులను అమలు చేయాలి**
**- అంబానీ,ఆదానీలకు ఊడిగం చేస్తున్న మోడీ**
**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ**



**పత్తికొండ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** రైతాంగాన్ని ఆదుకోవడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. మంగళవారం పత్తికొండ పట్టణంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య, మండల కార్యదర్శి రాజాసా హెబ్‌తో కలిసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫల మయ్యారన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ, ఆదానీలకు అప్పనంగా అప్పగిస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. పంట పెట్టుబడికి రైతులు తీసుకున్న బ్యాంకు రుణాలను పూర్తిగా మాఫీ చేయాలన్నారు. డాక్టర్ స్వామినాథన్ కమీషన్ సిఫారసులను అమలు చేయాలన్నారు. సిఎం జగన్ పాలనలో రాష్ట్ర అభివృద్ది కుంటుపడిందన్నారు. మోడీ, జగన్‌రెడ్డి దురహంకార పాలనకు చరమగీతం పాడాలన్నారు. కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో ఈ నెల 16న తలపెట్టిన గ్రామీణ బంద్‌కు సిపిఐ సంపూర్ణ మద్దతు, సహకారం అందిస్తుందని రైతులు, కూలీలు, కార్మికులు, మహిళలు, విద్యార్థి, యువజన సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి కర్నూలు జిల్లా సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి భీమలింగప్ప, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ఏపి రైతుసంఘం నియోజకవర్గ అధ్యక్షులు పెద్ద వీరన్న, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, నియోజకవర్గ అధ్యక్షులు పెద్దయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎం కారన్న, ఏఐటియుసి నాయకులు నెట్టికంటయ్య పాల్గొన్నారు.

## జ్ఞానప్రదాయిని.. వేద రూపిణి.. వాగ్దేవి.. సరస్వతి దేవి..!

**- ప్రపంచంలోని భాషలన్నీ సరస్వతి రూపాలే..**
**- నేడు శ్రీ పంచమి (వసంత పంచమి).. సరస్వతి అవతరించి రోజు..**

**"సరస్వతి నమస్తుభ్యం.. వరదే కామరూపిణి.**
**విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా..**
**సరస్వతి నమస్తుభ్యం సర్వదేవి నమో నమ:**
**శాంతిరూపే శశిధరే సర్వయేగే నమోనమ:**



"తల్లీ నిన్‌దలంచి పుస్తకమ్ చేతన్ బూనితిన్
నీవు నా..యుల్లంబందున నిల్చి
జ్రుంభణముగా నుక్తుల్ సుశబ్దంబ్
శోభిల్లంబల్కుము నాదు వాక్కునన్
సంప్రీతిన్ జగన్మోహినీ..పుల్లాబ్జాక్షి..
సరస్వతీ భగవతీ..
పూర్ణేందుబింబావనా"..

అని బమ్మెర పోతన చెప్పిన పద్యాన్ని మనసా వాచా కర్మణా త్రికరణ శుద్దిగా చదువుల తల్లి అయిన సరస్వతీ దేవిని ప్రార్థిస్తాం.. అంటే విద్య వృద్ది చెందుతుందని విద్యాభ్యాసానికి ప్రారంభమైన అక్షరాభ్యాసం నిర్విఘ్నంగా సాగుతుందని తెలుగువారి ప్రగాఢ విశ్వాసం"..

2లో

**కోసిగి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** నేడు శ్రీ పంచమి.. అంటే వసంత పంచమి..వాక్కు జ్ఞానధారయైన శారదాదేవి అవతరించిన రోజు..ఈ రోజునే పిల్లలకు అక్షరాభ్యసం చేసేందుకు ప్రతి ఒక్కరు ఇష్టపడుతారు.. అదేమిటో చూద్దాం..
అక్షరం అంటే నాశనం లేనిది.. మారనిది.. స్థిరమైనది.. ఆకారాది వర్ణం.. ఓంకారం.. పరబ్రహ్మం, తపస్సు, యజ్ఞం, జలం, ఆకాశం, మోక్షం, ఒక కాలమానం, ఇన్ని అర్థాలు గల అక్షరానికి అధిదేవత.. జ్ఞానాధిదేవత, పుస్తకపాణీ అయిన శ్రీ సరస్వతీదేవి.. ఆమె మాఘమాసం శుద్ద పంచమి రోజు అవతరించినట్లు వేదాలు తెలుపుతున్నాయి.. అందుకే దీనికి 'శ్రీపంచమి, వసంత పంచమి, మదనపంచమి' అనే పేర్లు కూడా ఉన్నట్లు తెలుపుతున్నాయి..
సరస్వతి వాక్కుకు వాగ్దేవిగానూ, వీణను ధరించడం వల్ల వాణీగానూ, శ్రద్ధకు శారదగానూ, సకల విద్యలకు విద్యాధరిగానూ మనలను అనుగ్రహిస్తోంది.. జ్ఞానప్రదాయినిగా కూడా వెలుగొందుతుంది..
'సర: ప్రసరణం సర్వత్ర అస్తీతి సరస్వతీ- అంతటా వ్యాప్తి కలిగినది సరస్వతి.. ఇక బ్రహ్మలోకే బ్రహ్మ సర: అశ్రయత్వేన అసా ్య అస్తీతివా సరస్వతీ.. అంటే బ్రహ్మలోక మందు బ్రహ్మ సరస్సును ఆశ్రయించి నదీ రూపంలో ప్రవహించునది'..

**సరస్వతీ శబ్ద విశిష్టత:**
ఒక్కో కళ ఒక్కో విద్య.. ఆ విధంగా ఆ తల్లి బహురూపిణి....

## దళితులే తెలుగుదేశాన్ని గెలిపిస్తారు : టీజీ భరత్



**కర్నూలు న్యూసిటీ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్తః** రాష్ట్రంలోని దళితులందరు తెలుగుదేశం పార్టీని గెలిపిం చేందుకు సిద్దంగా ఉన్నారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టీజీ భరత్ అన్నారు. మంగళవారం నగరంలోని పాత బస్టాండ్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి దళిత జేఏసీ చైర్మన్ బొలెద్దుల రామకృష్ణ ఆధ్వర్యంలో చేపట్టిన దళిత చైతన్యం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈకార్య క్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జనసేన ఇంచార్జీ ఆర్షద్‌లు పాల్గొన్నారు. అనంతరం వీధుల్లో తిరుగుతూ ప్రజల్లో కలిసి దళిత చైతన్యం కార్యక్రమం గురించి వివరించారు. ఈసందర్భ ంగా టీజీ భరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలులో లేదన్నారు. నిజమైన అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావాలంటే టిడిపి అధికారంలోకి రావాలన్నారు. కర్నూలులో తాను గెలిచిన వెంటనే నిజమైన రాజ్యాంగం నడిచేలా చేస్తామన్నారు. ఈప్రభుత్వం దళితుల ఓట్లతో ఏర్పడినప్పటికి ఈ ఐదు సంవత ్సరాల్లో దళితులకు ఎంతో నష్టం జరిగిందని తెలిపారు. అందుకు టిడిపికి పార్టీకి దళితులు మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు. కర్నూలులో తమ పార్టీ నేతలు జేఏసిగా ఏర్పడి దళిత చైతన్యం కార్యక్రమం నిర్వహిస్తు ప్రజల్లో చైతన్యం తీసుకోస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో దళిత జేఏసి సభ్యులు దేవా, గున్నా మార్కు, సుంకన్న, పాపన్న, తిమ్మోజీ, పోతురాజు రవి, నాగన్న, పాల్‌రాజ్, శ్రీనివాసులు, ఆర్యా శంకర్, మాదవ స్వామి, చిన్నమ్మి, శారదమ్మ, యేసన్న, రాజ్‌కుమార్, మోహన్, ఈశ్వర్, పెంచలయ్య, ప్రసాద్‌రావు, మధు బాబు, ఆనందరావు, లక్షీ ్మనారాయణ, మల్లిఖార్జునబాబు, సురేష్, మణిబాబు, రామాంజనేయులు, భాను, రామ య్య, తదితర ముఖ్య నాయకులు, జనసేన నాయకులు, టిడిపి అనుబంధ

## రేపు సీఎం కర్నూలు పర్యటన

**: డీఐజీ ఆధ్వర్యంలో భారీ బందొబస్తు**

**కర్నూలు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఫిబ్రవరి 15 గురువారం కర్నూలు రాక సందర్భంగా భద్రత పరంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్. విజయరావు, జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచించారు. ఎమ్మిగనూరు శాసన సబ్యులు చెన్నకేశవ రెడ్డి మనవడు పవన్ కళ్యాణ్ రెడ్డి వివాహామునకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హాజరు అవుతున్నందున కర్నూలు బళ్ళారి రోడ్డులోని కింగ్ ప్యాలెస్ గ్రాండ్ కన్వెన్షన్ పరిసరాలను, ఓర్వకల్లు ఏయిర్ పోర్టులో భద్రతా పరంగా పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ బందొబస్తు విధులలో అడిషనల్ ఎస్పీ ఒకరు, 4 గురు డిఎస్పీలు, 16 మంది సిఐలు, 17 మంది ఎస్సైలు, 63 మంది ఎఎస్సైలు మరియు హెడ్ కానిస్టేబుళ్ళు, 130 మంది కానిస్టేబుళ్ళు, 18 మంది మహిళా పోలీసులు, 70 మంది హోంగార్డులు, మరియు ఇతర జిల్లాల నుండి అడిషనల్ ఎస్పీ ఒకరు, 5 మంది డిఎస్పీలు, 9 మంది సిఐలు, 30 మంది ఎస్సైలు, 50 మంది ఎఎస్సైలు మరియు హెడ్ కానిస్టేబుళ్ళు, 110 మంది కానిస్టేబుళ్ళు, 18 మంది మహిళా పోలీసులు, 50 మంది హోంగార్డులు , 3 స్పెషల్ పార్టీలు, 97 మంది ఎఆర్ పోలీసులు బందొబస్తు విధుల లో పాల్గొంటారు. హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్, తదితర ఏర్పాట్లకు సంబంధించి సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచిం చారు. ముఖ్య మంత్రి వచ్చే ముఖ్యమైన రహదారులను, రూట్ బందొ బస్తులను పరిశీ లించారు. పోలీసు అధికారులకు సిబ్బందికి తగిన సూచనలు, సలహా లను చేశారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, కర్నూలు సబ్ డివిజన్ డిఎస్పీ విజయ శేఖర్, ట్రైనీ డిఎస్పీ భావన, సిఐలు నాగరాజు యాదవ్, శ్రీనివాస రెడ్డి, శంకరయ్య మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పట్టణంలో పడకేసిన పారిశుధ్యం పట్టించుకోని అధికారులు



**నందికొట్కూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రధాన కాలువలు, వీధులలోని డ్రైనేజీలు చెత్తచెదారంతో నిండిపోయి ధుర్గంధం వెదజల్లుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని స్తానికులు తెలిపారు. పట్టణంలోని హౌసింగ్ బోర్డులోని ప్రధాన కాలువ, లైబ్రెరి ఎదురుగా, సంత మార్కెట్ వద్ద ఉన్న కాలువలలో నీరు వెళ్ళ కుండా కొంత మంది అడ్డుకట్ట వేయడంతో అధి చెత్త చెదారంతో నిండి నీరు నిలిచిపోవడమే కాకుండా విపరీతమైన దోమలు పెరిగి పోయాయని దీంతో రోగాల బారిన పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. అలాగే వీధికాలువలు సైతం రోజుల తరబడి క్లీన్ చేయక పోవడం వలన ధుర్గంధంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని స్తానికులు తెలిపారు. ఇప్పటికైన సంభంధిత అధికారులు స్పంధించి పారిశుధ్యం పనులపై శ్రద్ద చూపాలని కాలనీ వాసులు కోరారు.

## గ్రామాల అభివృద్ధిలో అల్ట్రాటెక్ పాత్ర అభినందనీయం

**- కంపెనీ నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే,యూనిట్ హెడ్**

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని ప్రముఖ సిమెంట్ ఉత్పత్తి కంపెనీ అల్ట్రాటెక్ పరిశ్రమ గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించడం అభినందనీయమని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. కొలిమిగుండ్ల మండలంలోని అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమ సమీపంలోని గోర్విమానుపల్లె గ్రామంలో కంపెనీ సామాజిక బాధ్యతలో భాగంగా రూ.75లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు, నూతన పైప్‌లైన్ నిర్మాణాలను అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ యూనిట్‌హెడ్ సజేంద్ర కుమార్, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు ప్రారంభించారు. అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో దత్తత గ్రామాలైన గోరి ్వమానుపల్లె, తుమ్మలపెంట, అంకిరెడ్డిపల్లె, బందార్లపల్లె తదితర గ్రామాల్లో తాగునీటి సౌకర్యం, మౌలిక వసతుల ఏర్పాటుకు అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమ సంపూర్ణ సహకారం అందిస్తుందని పరిశ్రమ యూనిట్‌హెడ్ సజేంద్ర కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామాల్లో ఉచిత మెడికల్ క్యాంప్‌లు నిర్వహించి ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేసు ్తన్నట్లు తెలిపారు. కంపెనీ సామాజిక బాధ్యతలో భాగంగా అభివృద్ధి పనులు చేపట్టడం సంతోష దాయకమని ఎమ్మెల్యే కాటసాని, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో గోర్విమానుపల్లె గ్రామ సర్పంచ్ రామాం జనే యులు, ఎంపిటిసి పులి ప్రకాష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ యువనేత బోయ జగన్, పలువురు అల్ట్రాటెక్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## నంద్యాల జిల్లాలో పామాయిల్ పంట అభివృద్ధికై ప్రభుత్వం కృషి

**మిడుతూరు, ఫిబ్రవరి13, ప్రభాతవార్త;** నంద్యాల జిల్లాలో పామాయిల్ పంట అభివృద్ధికై ప్రభుత ్వం వివిధ పంటలను కేటాయించడం జరిగిందని డీహెచ్ఓ నాగరాజు మంగళవారం తెలిపారు. నంద్యాల జిల్లా పామాయిల్ సాగుకు మిక్కిలి అనుకూలంగా నిర్ధారించుకొని జిల్లాలోని అనేక మండలాలు నాలుగు ప్రధాన కంపెనీలు కేటాయించి తద్వారా ఈ పంట అభివృద్ధికి ప్రణాళికలు వేసినట్లు చెప్పారు. తోటలు వేయదలుచుకున్న రైతులు తమ సమీప ఆర్బీకేలో రిజిస్టర్ చేసుకుని సబ్సి డీ పొందాలన్నారు. ప్రభుత్వం పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకముందు ఆయన పామాయిల్ మొక్కలను నాటి రైతులను ప్రోత్స హించారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాగేంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి విద్యార్థి ఎంపిక



**చాగలమర్రి, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ పోటీలకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి జి.గఫార్ బాబా ఎంపికయ్యారని హెచ్ఎం కోటయ్య తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థిని అభినందించారు. ఫిబ్రవరి 11,12న నంద్యాలలో రెండు రోజులు జరిగిన జిల్లాస్థాయి ఇన్స్పైర్ మనక్ విద్యార్థుల సైన్స్ ప్రాజెక్టు ప్రదర్శనలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 173 సైన్స్ ప్రాజెక్టులు పాల్గొనగా అందులో గఫార్ బాబా తయారుచేసిన ప్రాజెక్టు యూజింగ్ స్మార్ట్ కార్డుకు గుర్తింపు పొంది రాష్ట్రస్థాయికి ఎంపికకావడం జరిగిందని హెచ్ఎం కోటయ్య తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని హెచ్ఎం కోటయ్యతోపాటు పీడీ దాదాపీర్, ఉపాధ్యాయులు అభినందించారు.

## రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కైప సచివాలయం నందు మంగళవారం రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని డాక్టర్ శివశంకరుడు, ఎంపిహెచ్ఈవో నల్లగట్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ బీపీ, షుగర్, గుండెజబ్బులు, రక్తహీనత, కంటి వంటి ఆరోగ్య సేవలను ఈ శిబిరంలో ప్రజలు సది ్వనియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జగదీశ్వరరెడ్డి, యూఆర్డీ ప్రసాద్, కైప గ్రామ వైకాపా నాయకులు మెదుళ్ల ప్రతాప్‌రెడ్డి, గూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, సూపర్‌వైజర్, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశావర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పలు ఆలయాలను దర్శించుకున్న గుండం శేషిరెడ్డి

**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవికి, పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని మంగళవారం మాఘమాసంను పురస్కరించుకుని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గుండం శేషిరెడ్డి దంపతులు ఆయా ఆలయాలకు చేరుకోగానే ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారిచే అర్చకులు శ్రీస్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలతోపాటు కుంకుమార్చనలు నిర్వహింపజేశారు. తదనంతరం ఆలయం తరుపున గుండం శేషిరెడ్డి దంపతులను పూలమాలలు, శాలువలు కప్పి తగు విధంగా సత్కరిస్తూ శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణాచారి, మన్నెం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి13, ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)మంగళవారంనాడు టి.సాయిరాం భాగవతార్, కర్నూలు జిల్లా వారిచే భూకైలాస్ పై హరికథ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ హరికథ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కీబోర్డు సహకారాన్ని పి.ధనుంజయ, మృధ:గ సహకారాన్ని పి.ప్రసాద్ అందించనున్నారు. ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయనృత్యం, వాయిద్య సంగీతం, భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## నిత్యన్నదాన వితరణ పధకంనకు దాతలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి13, ప్రభాతవార్త** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకంనకు గుంటూరు వాస్తవ్యులు చింతల అన్నపూర్ణమ్మ అనుదాత రూ.1, 00,116/-లు విరాళమును సహయ కార్యనిర్వహణాదికారి ఫణిధరప్రసాద్‌కు అందజేసారు. ముందుగా శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకొని అనంతరం విరాళాలు అందజేసారు. తదుపరి దాతలకు శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతకు అందజేసారు.

## మేనిఫెస్టోలో రాయలసీమ అంశం చేర్చాలి



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 13, ప్రభాతవార్తః** వచ్చే పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల్లో రాయలసీమ అంశాన్ని ఏ రాజకీయ పార్టీ అయితే మేనిఫెస్టోలో చేర్చి తాగునీటికి, సాగునీటికి తోడ్పాటుతో పాటు ఏడారి కాకుండా కాపాడే పార్టీకి మా రాయలసీమ మద్దతు ఉంటుందని రాయలసీమ సాగునీటి సంఘం అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి అన్నారు. మంగళవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకులు రాయలసీమ ప్రాంతంపై పక్షపాత దోరణి చూపిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. పాలకులు రాయలసీమకు కేవలం 15 శాతం బడ్జెట్ కేటాయింపులు చేసి 85శాతం బడ్జెట్ నిధులు కోస్తా ప్రాంతానికే కేటాయించాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. రాష్ట్ర విభజన జరిగి పది సంవత ్సరాలు అవుతున్నా విభజన చట్టంలో రాయలసీమకు కల్పించిన హక్కులను అమలుచేయడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. రాయలసీమ ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌లో భాగమే కదా దీని సమగ్రాభివృద్ధికై కార్యచరణ ప్రణాళిక రూపొందించే కార్యక్రమంలో భాగంగా రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. వెనకబడిన రాయలసీమ ప్రాంతానికి అన్నిరాజకీయ పార్టీలు అండగా నిలబడాలని రాజకీయ పార్టీలను ఆయన కోరారు.

## జ్ఞానప్రదాయిని.. వేద రూపిణి..వాగ్దేవి.. సరస్వతి దేవి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** చదువుల తల్లి వేదరూపిణి.. వాగ్రూపిణి..సరస్వతి అంటే జ్ఞానం. “ముఖే ముఖే సరస్వతీ” అన్నట్టుగా ప్రతి వ్యక్తిని ఆశ్రయించి, వ్యాపించి ఉంటుంది. విద్యావంతుల్ని ఒక విధంగా ఆశ్రయిస్తే, వివేకవంతుల్ని మరో విధంగా ఆశ్రయిస్తుంది. ఆ తల్లి అనుగ్రహం లేనిదే మానవునికి మనుగడ లేదు. ఏదో ఒక విద్య సమగ్రంగా తెలిసిన వారిని సరస్వతి అని పిలవడం పరిపాటి.. ఉదాహరణకు నాట్య సరస్వతీ, అభినయ సరస్వతీ, సంగీత సరస్వతీ, చదువుల సరస్వతి ఇలా పిలుచుకోవడం జరుగుతుంది..

సర్వదా వ్యాపించడం ఈ దేవత ప్రత్యేక లక్షణం.. సరస్వతీ అనే మాటకు అర్థమే అది.. ఈ సరస్వతిని వేదాల్లో ఏకంగా జలదేవతగా కీర్తించారు..సరస్వతి అనే శబ్దానికి ప్రవాహం అనే అర్థం కూడా ఉన్నట్లు వేద పండితులు తెలుపుతున్నారు. ప్రవాహం చైతన్యానికి ప్రతీక.. జలం జీవ శక్తికి సంకేతం.. నీరు సకల జీవరాశికి శక్తి ని ఇస్తుంది.. ఉత్పాదకతను పెంపొందిస్తుంది..ఈ ఉద్పాదకత వసంత రుతువు నుంచి ఆరంభమవుతుంది.. ఆ ఉత్పాదక శక్తి ప్రతిఫలమే సరస్వతి.. ఉత్పాదకుడైన సృష్టికర్త బ్రహ్మకు శారదే శక్తిదాయిని, కాబట్టి దీనిని వసంత పంచమి అన్నారు..

**సరస్వతి(విద్య) వ్యాప్తి:**

కవుల కలాల్లో, గాయకుల గళాల్లో, శిల్పుల ఉలిల్లో, చిత్రకారుల కుంచెల్లో సరస్వతి నాట్యం చేసి సమగ్రంగా అనుగ్రహిస్తేనే ఆయా రంగాల్లో వారికి కీర్తి లభిస్తుందనే వాస్తవకత.. ప్రపంచంలోని భాషలన్నీ సరస్వతి రూపాలే.. చతుష్షష్టి(64) కళలు సరస్వతికి ప్రతీకలే.. శ్రద్ధకు, ఆసక్తి సరస్వతి వశవర్తి.. సరస్వతీ పుత్రులకు దొంగల వల్ల బాధ ఉండదు.. వారి విద్యాధనాన్ని ఏ దొంగా దోచుకోలేడు.. విద్య కలవాడు ప్రచ్ఛన్నంగా ధనం కలవాడే.. దాని వల్ల అతనికి రాజ్యపూజ్యత లభిస్తుంది.. లక్ష్మి పుత్రుల కంటే సరస్వతీ పుత్రుల వల్ల సమాజానికి ఎక్కువ శ్రేయస్సు కలుగుతుంది..

**సరస్వతీ రూప విశిష్టత:**

సాకారం నిరాకారం రెండూ ఈ తల్లి రూపాలే..ఈ తల్లి నాలుగు చేతులతో ఉండటం మనం సాధారణంగా చిత్రాల్లో గమనించే విషయం.. జ్ఞానానికి సంకేతమైన పుస్తకం ఆమె ఎడమ చేతిలో ఉంటుంది.. ఇది లౌకిక విద్యలకు ప్రతీక. పరలౌకిక విద్యలకు ప్రతీక అయిన జపమాల కుడిచేతిలో ఉంటుంది.. దీని అంతరార్థం ఇహలోక విద్య కన్న పరలౌకిక విద్యలు మెరుగైనవని, వాటి వల్ల ముక్తి లభిస్తుందని ఆధ్యాత్మిక విధులు చెబుతున్నాయి..

నాలుగు వేదాలకు ప్రతీకలుగా నాలుగు తీగలు కలిగి ఉన్న వీణను ఆ తల్లి ధరించి ఉంటుంది.. ఆ వీణ పేరు కచ్ఛపి. ఆ తంత్రులు మీటడం వల్లనే వేదాలు(శృతులు) పలుకుతుంటాయి..అంతేకాక అవి చతుర్విధ పురుషార్థాలైన ధర్మార్థకామమోక్షాలకు సూచికలని కూడా వేద పండితులు చెబుతున్నారు.. దీని అర్థం క్షణికమైన దేహంపై కోరిక మాని పరమార్థిక తత్వంతో ముక్తిని పొందాలని వేదాంత నిపుణులు అర్థం చెబుతున్నారు. తెల్లని తామర పూవ్వుపై ఉన్న ఆమె నిష్కళంకమైన, పరిశుద్ధమైన జ్ఞానానికి ప్రతీక.. ఆమె వాహనం హంస.. అది పాలను, నీటిని కలిపి ఇస్తే పాలను తాగి నీటిని వదిలివేస్తుంది.. అంటే సరస్వతీ దేవి ఏది మెరుగైనదేనే యుక్తాయుక్త విచక్షణను ప్రసాదించేదని అర్థం.. ఇది ఆ తల్లి లక్షణమే..

శతత్కాల మేఘాలు, చందమామ, కర్పూరం, గంధం, హంస, మల్లెదండ, మంచునురుగు, వెండికొండ, రెల్లు ఆదిశేషుడు, మొల్లు, మందారాలు, పాలవెల్లి, తెల్లతామర, ఆకాశగంగ వలె చదువుల తల్లి తెల్లగా ఉంటుందని ఆ కళామతల్లి తెల్లని శుభకారతను పోతనామాత్యులు అభివర్ణించినట్లు కొన్ని గ్రంధాలు తెలుపుతున్నాయి.. జ్ఞానానికి తెలుపు రంగును, అజ్ఞానానికి నల్లరంగును ప్రతీకగా భావించారు మన మహార్షులు.. అందువల్లనే జ్ఞాన రూపిణి అయిన సరస్వతిని తెల్లగా వర్ణించాడు పోతన..

**మదన పంచమి:**

ఈ వసంత పంచమి మదన పంచమిగా పిలవడానికి కారణం ఈ రోజునే రతీదేవి మన్మథుని పూజించిందట.. శివుని ఆగ్రహానికి గురై భస్మమైపోయిన మన్మథున్ని రతీదేవి ప్రార్థనతో శివుడు పునర్జీవితుడిని చేశాడు.. ఈ రోజునే మన్మధుడు చైతన్యం తుడవటం, ఆమె అతనిని పూజించడం వల్ల దీనికి మదనుడి పేరు వచ్చిందని ఒక పురాణా గాధ. ఋగ్వేదంలోని 5వ సూక్తంలో 12వ మంత్రం సరస్వతీ దేవిని ఈ విధంగా వర్ణిస్తుంది.. అది ‘ప్రణ్ణోదేవి సరస్వతీ వాజేభిర్వాజనీవతీ దీనా వీత్రియవత్” అనగా ప్రణమిల్లే యావన్మందిని కాపాడే సరస్వతీ మనలను కాపాడుగాక.. వాక్ శక్తిని ప్రేరేపించి మనలను జాగృతం చేయుగాక.. అనే ప్రార్థన ఇది.. ఈ మంత్రాన్ని 40 రోజులు పారాయణం చేస్తే అమోఘ విద్యావంతుడవుతాడని మన గురువుల మాట..

ఇక ఒక్కసారి చరిత్రలోకి చూస్తే విద్యాధిదేవత పుట్టిన ఈ రోజు.. రాజులు తమ దర్బారుల్లో ఉండే మంచి కవులను, విద్యాంసులను, పండితులను, సత్కరించేవారని చరిత్ర చెబుతోంది..

**వాక్ శుద్ధి కలుగుతుంది:**

సరస్వతీ దేవి సమక్షంలో అక్షరాభ్యాసం చేయిస్తే పిల్లలు జ్ఞాన వంతులుగా తయారవుతారని పూర్వీకులు చెబుతున్నారు.. సరస్వతీ ఆరాధన వల్ల వాక్ శుద్ధి కలుగుతుంది.. అమ్మవారి కరుణతో సద్బుద్ధిని పొందుతారని ప్రతీతి.. మేధ, ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తుల స్వరూపమే శారదాదేవి.. అందుకే ఈ దేవిని ‘శివానుజ’ అని పిలుస్తారు.. శరన్నవరాత్రుల్లో మూలా నక్షత్రం రోజున సరస్వతీ రూపంలో దుర్గాదేవిని ఆరాధించినపన్పటికీ మాఘమాసంలో పంచమి తిధినాడు సరస్వతిదేవిని ప్రత్యేక ఆరాధనలు, విశేష పూజలు నిర్వహిస్తారు.. ముఖ్యంగా వేద వ్యాసుడు, వాల్మీకీ మహార్షులు ఈ తల్లి అనుగ్రహంతోనే వేద విభజన చేయడం, పురాణాలు, గ్రంధాలు, కావ్యాలు రచించడం జరిగిందని పూర్వీకులు తెలుపుతున్నారు.. చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయడం విశేషంగా భావిస్తారు.. రపతి ఒక్కరు వసంత పంచమి రోజు సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు చేసి మాత దయకు పాత్రులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

## భారతిదేవి మన్నించు..

**(మొదటి పేజీ తరువాయి ) :** భక్తాదులు తప్పని సరిగ్గా ఆర్టిసి ప్రయాణం కొనసాగించాలని పోలీసు అధికారులు నిబందనలు ఏర్పాటు చేశారు. అక్షరభ్యాసం కోసం రూ.300లు చెల్లించాల్సిందే.. వసంత పంచమి వేడుకల సందర్భంగా అమ్మవారి దర్శనం చేసుకొని పిల్లల చదువుల కోసం మొదటి సారిగా చదవుల తల్లి సరస్వతి ఆలయంలో అక్షరాలను దిద్దించేందుకు ప్రతి ఒక్కరు అక్కడ వేల సంఖ్యలో భక్తాదులు అమ్మవారి ఆలయం ముందు కళ్యాణ మండపంలో అక్షరబ్యాసం చేయించుకుంటారు. దేవదాయశాఖ అధికారులు పెన్నులు, బలపాలు, పలక ఇతర సామాగ్రిని ఇచ్చేందుకు రూ.300లు ఖచ్చితంగా ప్రతి భక్తుడు చెల్లించాలని నిబందనలను అమలు చేశారు. అమ్మవారి దర్శనంకు వెళ్లే భక్తాదులకు రూ.5 టికెట్ తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అమ్మవారి క్షేత్రంలో కొత్తతరహాలో జరుగుతున్న రాజకీయంపై భారతమ్మ.. మణించు అంటూ ఆ ప్రాంత భక్తాదులు వసంత పంచమి వేడుకల సందర్బంగా రాజకీయ నాయకులు, పాలకులు చేస్తున్న అధికారులు చేస్తున్న తీరుపై శాంతించాలని పలువురు భక్తాదులు కోరుకుంటున్నారు.

## అక్రమ కర్ణాటక మద్యం తరలిస్తే చర్యలు తప్పవు



**ఆదోని రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవని తాలుక సిఐ నిరంజన్‌రెడ్డి అన్నారు. ఇస్వి పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం ఇస్వి ఎస్ఐ శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుళ్లు నీలకంఠ, కాశిలింగం, కిరణ్‌కుమార్, ఆదోని రూరల్ హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, పెద్దతుంబళం కానిస్టేబుల్ సుధాకర్‌లు ధణాపురం బస్టాప్ వద్ద నాగన్న బయట హెబ్బటంలోని బీరప్ప వంక వద్ద అక్రమంగా నాటుసారా, కర్ణాటక మద్యం రవాణా చేస్తున్న ముద్దాయిలను అరెస్టు చేసి మోటారు సైకిళ్లను, కర్ణాటక మద్యం, నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. హీరో హెచ్ఎఫ్ డీలక్స్, 50లీటర్ల నాటుసారా, 90ఎంఎల్ పరిమాణం గల కర్ణాటక ఒరిజినల్ చాయిస్ డీలక్స్ విస్కీ 1728టెట్రా ప్యాకెట్లు (18 బాక్సులు) స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయిలు ఆదోని మైలారప్ప, కురువ చలువప్ప, బోయ సూర్యలను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా కోర్టు రిమాండ్‌కు పంపారు.

## ఉప్పర్లపల్లిలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

**తుగ్గలి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉప్పర్లపల్లి గ్రామంలో పత్తికొండ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు ఆద్వర్యంలో బాబు షూరిటీ..భవిష్యత్తుకు గ్యారెంటీ..కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కెఈ శ్యాంబాబుకు స్థానిక టిడిపి నాయకులు అప్ప వేణు, నీలా ప్రసాద్, శ్రీనివాస్ గౌడ్, నారాయణలు పూలమాలలు వేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్యాంబాబు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ టిడిపి పార్టీ అధికారంలోకి వస్తే వారి కుటుంబాలకు చేకూర్చే లబ్దిని వివరించారు. గ్రామంలో పారిశుద్ధ్యం పడకేసిందని ఆయన దృష్టికి స్థానిక ప్రజలు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కెఈ శ్యాంబాబు మాట్లాడుతూ ఉప్పర్లపల్లి గ్రామంలో పారిశుద్ధ్యం లోపించి మురికి కాలువల్లోని నీరు రోడ్లపై ప్రవహిస్తూ కాలువల్లో దోమలు వృద్ధి చెంది విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. కనీసం వైసిపి ప్రభుత్వం గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేసేందుకు కూడా నిధులను మంజూరు చేయలేని దుస్థితిలో ఉందని దుమ్మెత్తి పోశారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే గ్రామాల్లో పూర్వ వైభవం తీసుకొస్తామని అన్నారు. అలాగే మినీ మేనిఫెస్టోలో ఉన్న ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, ఏడాదికి నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితం, అన్నదాత పథకం కింద రైతుకు ఏడాదికి రూ. 20వేలు, యువగళం నిధి ద్వారా రూ.3వేలు ఆర్థిక సహాయం, ఇంటింటికి కొళాయి కనెక్షన్లు అందించడం జరుగుతుందని అన్నారు. దీంతో రాబోయే ఎన్నికల్లో టిడిపి పార్టీకి అండగా నిలవాలని ఆయన కోరారు. అనంతరం అప్ప వేణు స్వగృహం నందు ఏర్పాటు చేసిన తేనేటి విందు కెఈ శ్యాంబాబు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వెంకటరాముడు చౌదరి, ఎద్దులదొడ్డి శ్రీనివాసగౌడ్, జిల్లా ఎస్టి సెల్ నాయకులు రామునాయక్, ఉప్పర్లపల్లి టిడిపి నాయకులు సుంకప్ప, మనోహర్, బిసి సెల్ మండల అధ్యక్షులు సంఘాల బొందిమడుగుల ప్రతాప్ యాదవ్, తిరుపాల్ నాయక్, శివ, గిరిగెట్ల మల్లీ, ఎడవల్లి తిమ్మప్ప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీసబ్రహ్మణ్య స్వామివారికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి13, ప్రభాతవార్త :**

శ్రీగిరిక్షేత్రంలో లోక కలా ్యణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి(కుమారస్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్టి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా)నిర్వహించబడింది. కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కలా ్యణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉధ్యోగ, వ్యాపార, వ్యవహారాలలో అటుపోట్లు తోలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. ఈ అబిషేకానికి ముందుగా దేశం శాంతిసౌబాగ్యలతో విలసిల్లాలని, ప్రకృతివైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, జనులకు ఆయారారోగ్యాలు, అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం, సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు. అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ, వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## జేపసి సంఘం సమావేశం

**పత్తికొండ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** పట్టణంలోని స్థానిక ఎస్‌టిఓ కార్యాలయ ఆవరణలో పత్తికొండ తాలుక జేఏసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో రాష్ట్ర జేఏసి పిలుపుమేరకు నేటి నుండి చలో విజయవాడ వరకు చర్చించడం జరిగింది. 14న నల్లబ్యాడ్జీల ప్రదర్శన, ఆర్డీఓకు మెమోరాండం ఇవ్వడం జరుగుతుందని కావున సభ్యులందరు నేడు 10.30గంటలకు తహశీల్దార్ కార్యాలయానికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ రంగారెడ్డి, యుటిఎఫ్ భాస్కర్, పిఆర్‌టియు రామనాయుడు, రెవెన్యూ సందీప్, ఎస్‌టియు రాంమోహన్‌రెడ్డి, జేఏసి చైర్మన్ సాయిబాబా, కార్యదర్శి వెంకటరమణ పాల్గొన్నారు.

## నేడే డైల్ యువర్ డి.యం.

నందికొట్కూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త: ఆర్టీసీ ప్రయాణికులు మరియు పట్టణ ప్రజలు ఆర్టీసీలో నెలకొన్న సమస్యలు, సలహాలు తెలిపేందుకు ఈ నెల 14వ తేదీన మధ్యాహ్నం 1 గంట నుండి 2 గంటల వరకు డైల్ యువర్ డి.యం. కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా స్తానిక ఆర్టీసి డి.యం.నాగేశ్వర్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. కావున ప్రయాణికులు సలహాలు సూచనలు ఫోన్ ద్వారా తెలుప వచ్చునన్నారు. ఏపిఎస్ ఆర్టీసీ నందికొట్కూరు డిపో ఫోన్ నెం.99592 25799 కు మెరుగైన సౌకర్యాలు అంధించేందుకు తీసుకోవాల్సిన చర్యలు తెలుప వచ్చునని డి.యం.తెలిపారు.

## కరువు పరిహారం ఇవ్వాలని బైఠాయించిన వామపక్ష పార్టీలు

**దేవనకొండ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ఈ ఏడాది నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఖరీఫ్, రబీ సీజన్లలో మండల రైతాంగం వేసిన పంటలు దారుణంగా దెబ్బతిన్నాయని ప్రభుత్వం కరువు ప్రకటించి చేతులు దులుపుకుంటుంది కానీ రైతులకు పరిహారం ఇవ్వడం లేదని ఆరోపిస్తూ మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో వామపక్ష పార్టీల నాయకులు బైఠాయించారు. పంట నష్ట పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్, సిపిఐ మండల కార్యదర్శి నరసరావులు డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వరుసగా కరువులు వస్తున్నా ఆదుకునేనాథుడే లేదని విమర్శించారు. రైతు రోజురోజుకు అప్పుల్లో కూరుకుపోతూ తన ప్రాణాన్ని పణంగా పెడుతున్నా ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు కనికరం రావడం లేదని విమర్శించారు. కరువు ప్రకటించినా ప్రభుత్వం ఇప్పటివరకు కరువు పరిహారం ఇవ్వకుండ నిర్లక్ష్యం చేస్తుందని తక్షణమే రైతుల ఖాతాల్లో పంట నష్ట పరిహారం జమచేయాలని డిమాండ్ చేశారు. వలసల నివారణ, పశుగ్రాసం తదితర అంశాల్లో రైతులకు చేయూతగా అండగా నిలవాలని కోరారు. అలాగే సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ బైఠాయింపుకు టిడిపి ప్రజాప్రతినిధులు విజయభాస్కర్‌గౌడ్, భాస్కర్, నాగరాజుగౌడ్, మహేశ్వర్ రెడ్డి, చిన్న రామప్పలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు అశోక్, యూసుఫ్ భాషా, వెంకటేశులు, రామాంజనేయులు, వీరాంజనేయులు, పాండు పాల్గొన్నారు.

## నందికొట్కూరు టిడిపి టిక్కెట్టు మాలలకే కేటాయించాలి

**నందికొట్కూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** నంద్యాల పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గమైన నందికొట్కూరు టిడిపి అసెంబ్లీ అభ్యర్థిగా మాలలకే కేటాయించాలని మాల మహానాడు సంఘాల జేఏసి కన్వీనర్ కాసారపు వెంకటేష్, తాలుకా అధ్యక్షుడు నాగేష్ తెలిపారు. మంగళవారం రాయలసీమ టిడిపి కో-ఆర్డీనేటర్ బీద రవిచంద్ర యాదవ్‌ను కలిసి వినతి అందజేశారు. నంద్యాల పార్లమెంట్‌లో మాలలు అధిక సంఖ్యలో ఉన్నారని తెలిపారు. కర్నూలు ఉమ్మడి జిల్లాలో రెండు ఎస్సీ రిజర్వుడు స్థానాలు ఉండగా అందులో ఒకటి కోడుమూరు స్తానాన్ని మాదిగ సోదరులకు కేటాయించారని, నందికొట్కూరును మాలలకు కేటాయించాలని విరించారు. ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళి మాలలకు కేటాయించేలా చూడాలని వారు కోరారు.

## గడ్డివాములు దగ్ధం-రూ.లక్ష ఆస్తినష్టం

**హొళగుంద, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దగోనెహాల్ గ్రామంలో మంగళవారం గడ్డివాములు దగ్ధమయ్యాయి. వివరాల మేరకు గ్రామంలో గడ్డివాములు దగ్ధం కావడంతో ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది వచ్చేలోపు దాదాపు 10ట్రిప్పుల మేర గడ్డివాములు దగ్ధమైనట్లు భాదితుడు బోయ నింగి శంకరన్న, సర్పంచ్ కొత్తింటి వెంకటరెడ్డి తెలిపారు. భాదితుడికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అలాగే గడ్డివాముల దగ్ధం కావడానికి గల కారణాలు తెలుసుకుంటామన్నారు.



## నష్టపోయిన ప్రతిరైతును ఆదుకోవాలి

**మంత్రాలయం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఈ ఖరీఫ్ సీజన్‌లో పంట నష్టపోయిన పతిరైతును ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ నాయకులు జయరాజులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రైతులను ఆదుకోవాలని కోరుతూ మంత్రాలయంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహశిల్దార్ శ్రీధర్‌మూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 400 మండలాలుకరువు బారిన పడ్డాయన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం నేటివరకు రైతులను ఆదుకోలేదన్నారు. అలాగే స్థానికంగా కూలీలకు ఉపాధిలేక సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్ళారన్నారు. రైతులకుపంటల బీమా పరిహారం రూ.50,000 ఇవ్వాలన్నారు. వలసల నివారణకు 200 రోజులు పనిదినాలు కల్పించాలన్నారు. రూ.2 లక్షలు ఋణమాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు ప్రాణేష్, రమేష్. అంజి, దేవారం, నాగరాజు, చిన్నకాశిం, అండే హనుమంతు, దేవపుత్ర తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో దేవతమూర్తి నవగ్రహా విగ్రహాల ప్రతిష్టాపన

**హొళగుంద, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సమ్మతగేరి గ్రామంలో శ్రీ సుంకులమ్మ అవ్వ నూతన ఆలయ ప్రారంభోత్స వం నూతన విగ్రహాల ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం మంగళవారం గ్రామపెద్దల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. యజ్ఞా లు, ధాన్యభిషేకం, జలాభిషేకం, హోమాలు, వాస్తు పూజలు, ఇతరిత్ర పూజలు జె హొసల్లి మఠం పీఠాధిపతులు శంభులింగ స్వామి చేతుల మీదుగా విగ్రహానికి ప్రాణం అనే శక్తిని ప్రత్యేక పూజల ద్వారా అవహాన చేశారు. శివాలయంలో నవగ్రహా విగ్రహాలైన సూర్యుడు, చంద్రుడు, మంగళం, బుధుడు, గురువు, శుక్రుడు, శని, రాహువు, కేతువులను శివమందిరంలో భూగోళంలో ప్రతిష్టించారు. ఈ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మహిళలు, చిన్నారులు దీపదూప నైవేద్యాలు సమర్పించి ఆడపడుచులకు ఒడిబియ్యం పోశారు. గ్రామస్తులంతా అత్యంత భక్తిశ్రద్దలతో ఈ పూజలు నిర్వహించారు.

## బుగ్గానిపల్లెతండాలో వైభవంగా మారెమ్మ జాతర

**బేతంచెర్ల, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బుగ్గానిపల్లెతండాలో మంగళవారం మారెమ్మ జాతర అంగరంగ వైభవంగా జరిగింది. తండావాసులు అమ్మవారికి వివిధ రూపాల్లో మొక్కులు చెల్లించుకోవడం జరిగింది. వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య బోనాలతో అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. టీడీపీ, వైసీపీ ప్రముఖ నాయకులు దేవరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో గ్రామం కిక్కిరిసిపోయింది. అమ్మవారిని దర్శించుకున ్న ప్రముఖుల్లో ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, రాష్ట్ర గిడ్డంగులశాఖ డైరెక్టర్ బాబుల్‌రెడ్డి, టీడీపీ నాయకులు గౌతమ్‌కుమార్‌రెడ్డి, షేక్షావలి చౌదరి, తిరుమలేష్ చౌదరి, ఉన్నం చంద్రశేఖర్, చంద్ర వీరితోపాటు పలువురు ఉన్నతాధికారులు, అధికారులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## మరణాలపై వైద్యులు, వైద్యసిబ్బందితో సమీక్ష సమావేశం

**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 13, ప్రభాత వార్తః** కర్నూలు వైద్య కళాశాలలో మర ణాలపై వైద్యులు మరియు వైద్యసిబ్బం దితో జిజిహెచ్, కెఎంసి కర్నూలు నెలవారి మరణాల గురించి సమీక్ష నిర్వ హించినట్లు అడిషనల్ డిఎంఈ అండ్ సూపరింటెండెంట్ డా.వి వెంకటర ంగారెడ్డి తెలిపారు. కర్నూలు మెడికల్ కళాశాలలో అన్ని డిపార్టుమెంట్‌ల హెచ్ఓడిలు, ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్‌లు, పిజిలు సమావేశానికి హాజరయ్యారు. మరణాలపై పలు విషయాలపై చర్చించి వారితో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. న్యూ లెక్చర్ హాల్‌లో మరణాలపై మెడికల్ డిపార్టుమెంట్ మరియు గ్యాస్ట్రో ఎంటరాలజీ డిపార్టుమెంట్‌కు సంబంధించిన రెండు కేసెస్‌లపై ప్రజెంటేషన్ ద్వారా సమీక్ష చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కర్నూలు వైద్యకళాశాల అడిషనల్ డిఎంఈ అండ్ ప్రిన్సిపాల్ డా.సుధాకర్, డిప్యూటి సూపరింటెండెంట్ ఆర్ ప్రభాకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.శ్రీహరి, ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఓ డా.వేకంటేశ్వర్‌రావు, డిప్యూటి సిఎస్ఆర్ఎంఓ హేమనలిని, హెచ్ఓడిస్ డా.రేణుకాదేవి, డా.ఇక్బాల్ వుసేన్, డా. నాగేశ్వర్‌రావు, డా.విజయ్ ఆనంద్‌బాబు, డా.శ్రీనివాసులు, ఆర్ఎంఓ డా.వెంకటరమణ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ డా.శివబాల నగాంజన్, డా.కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

## శ్రీ బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి13, ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కలా ్యణం కోసం దేవస్థానం మంగళవారంనాడు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఆగమసంప్రదా యాయంలో క్షేత్రపాలక పూజకు చాల విశేషస్థానం ఉంది. క్షేత్రపాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోశాలు, దుష్టగ్రహపీడలు తోలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభపలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, గంధోధకం, పుష్పోదకం, శుద్దజలాలతో స్వామి వారికి అభిషేకం నిర్వహించడం జరిగింది.



## ప్రజా సమస్యలు పరిష్కారం కాని సమావేశాలు ఎందుకు..?

:- మండల మీట్‌లో సభ్యులు ధ్వజం



**దేవనకొండ,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సమస్యలు పరిష్కారానికి నోచుకోని మండల సర్వసభ్య సమావేశాలు ఎందుకని ఎంపిటిసి విజయభాస్కర్‌గౌడ్, సర్పంచ్‌లు వెలమకూరు భాస్కర్, బేతపల్లి సర్పంచ్ మహేశ్వర్‌రెడ్డిలు ప్రశ్నించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపిపి లక్ష్మీదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. స్థానిక ఎంపిటిసి తపాల శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ దేవనకొండ క్రాస్ రోడ్డుకి వెళ్లే మార్గంలో అనధికారికంగా రహదారిని గుంతల మయం చేసి మంచినీటి కొళాయి పైప్‌లైన్ వేసుకుంటున్నారని వీటిని నియంత్రించాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నేలతలమర్రి ఎంపిటిసి విజయభాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబు మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్, రబీ సీజన్‌లో వర్షాలు కురవకపోవడంతో రైతులకు తీవ్రంగా పంట నష్టం జరిగిందన్నారు. ఈ మేరకు కరువు పరిహారానికి నివేదికలు సిద్ధం చేసి ప్రతిపాదనలు పంపామన్నారు. ఎంపిపి లక్ష్మీదేవి మాట్లాడుతూ మండలంలో నెలకొన్న కరువు పరిస్థితులు,సమస్యలపై తీర్మాణాలు చేసి ప్రభుత్వం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడిఓ ఇద్రుష్, ఈఓపిఆర్‌డి సూర్యనారాయణ, ఎంఈఓ తిమ్మారెడ్డి, సిహెచ్ఓ భాగ్యలక్ష్మి, రహదారుల, విద్యుత్, ఆర్‌డబ్ల్యుఎస్, పిఆర్ ఇంజనీర్లు, లక్ష్మీశ్వేత, రవీంద్ర, మురళీమోహన్, ఉదయ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సునీత, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాల ద్వారా మెరుగైన సేవలు అంధించాలి



**వెలుగోడు,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అంధించాలని ఆత్మకూరు ఏడిఏ ఆంజనేయ తెలిపారు. మంగళవారం స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయం నందు రైతు భరోసా కేంద్ర సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను మెరుగుపరచాలని, రబీలో సాగు చేసిన పంటలు 100శాతం పూర్తి చేసినందుకు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈకేవైసి వెంటనే పూర్తి చేయాలని, పి.ఎం.కిసాన్ లబ్ది కొరకు ప్రతి రైతు ఈకేవైసి తప్పని సరిగా చేసుకోవాలని ఆయన తెలిపారు. ఆర్బీకెల ద్వారా విత్తనాలు, ఎరువులతో పాటు పురుగుల మందులు కూడా రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ఏఓ పవన్‌కుమార్, ఏఇఓ సుధారాణి, నాగశివసాయి, రైతు భరోసా కేంద్ర సిబ్బంది నాగమణి, రామలక్ష్మి, వెంకట శివ రామకృష్ణ పాల్గొన్నారు.

## కూలీలకు పనిదినాలున్నా.. ఉపాధి పనులు కల్పించట్లేదు..!



**తుగ్గలి, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** జాతీయ ఉపాధి హామీ కూలీలకు పని దినాలున్నా.. ఉపాధి పనులు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆయా గ్రామాల్లోని ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా క్షేత్రస్థాయిలో పనులు కల్పించకుండ మండలంలో అక్కడక్కడ తూతూమంత్రంగా ఉపాధి పనులు కల్పిస్తున్నారన్నారు. జాబ్ కార్డు కలిగి, పని కావాలని అడిగిన ప్రతిఒక్కరికి ఉపాధి హామీ పథకంలో పని చూపించాలన్నది చట్టంలోని నిబంధన. అయితే మండలంలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. క్షేత్రస్థాయిలో పనికావాలని అడుగుతున్నా పని కల్పించకపోతున్నారనే విమర్శలు కూలీల నుండి వినిపిస్తున్నాయి. దీంతో కూలీలకు ప్రతి ఏటా వందరోజుల పనిదినాలు కల్పించలేని దుస్థితిలో మండల ఉపాధి హామీ అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని ఆవేదన చెందుతున్నారు. ఫలితంగా ఉపాధి పథకం లక్ష్యం గ్రామాలలో నెరవేరకపోగా గ్రామీణ కూలీలకు ఉపాధి అందని ద్రాక్షలా మిగిలిపోతుంది. దీంతో గ్రామీణ నిరుపేదలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఈ పథకం కింద మండలంలో ఉపాధి పనులు చెప్పుకోదగిన స్థాయిలో చేపట్టడం లేదని ఆయా గ్రామాల ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి పనులు లేక ఆకలికేకలతో కూలీలు పొట్ట చేత పట్టుకుని కుటుంబాలను, పండు ముసలోళ్లు, పిల్లలను గ్రామాల్లో ఇంటి వద్ద విడిచి వలస వెళుతుంటే అధికారులు మాత్రం పని కల్పిస్తున్నా వలస వెళుతున్నారనే ధోరణిలో మాట్లాడుతున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వలస నివారణను అరికట్టి పనిదినాలు కలిగిన కూలీలకు ఉపాధి పనులను కల్పించాలని ఆయా గ్రామాల కూలీలు కోరుతున్నారు.

## నేడే కొత్తపల్లిలో జయహో బీసి సదస్సు



**కొత్తపల్లి, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు 14వ తేదీ కొత్తపల్లిలో జయహో బీసి సదస్సు నిర్వహిస్తున్నట్లుగా టిడిపి మండల కన్వీనర్ నారపురెడ్డి తెలిపారు. మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు జయహో బీసి సమావేశానికి ముఖ్య అతిథులుగా నంద్యాల పార్లమెంట్ నాయకులు మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు టిడిపి ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి హాజరవుతారని కావున మండల బీసి నాయకులు, బీసిలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు,

## నేటి నుండి ఎన్‌జిఓల దశలవారి ఉద్యమం



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** విజయవాడలో సోమవారం ఉద్యోగ సంఘాలతో మంత్రివర్గ ఉప సంఘం జరిపిన చర్చలు విఫలం కావడంతో ఏపీ జేఏసి పిలుపు మేరకు బుధవారం నుండి ఎన్‌జిఓల ఉద్యమం దశలవారిగా కార్యచరణ దాల్చింది. అందరు పాల్గొనాలని ఆళ్లగడ్డ తాలూక ప్రసిడెంట్ ఐ నాగార్జునరెడ్డి ఉద్యోగులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏపీ జేఏసి అధ్వర్యంలో ఈనెల 14వ తేదిన తాలూక, జిల్లాల్లో నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపి తహాశీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్‌లకు మెమోరాండం అందజేయాలన్నారు. 15, 16 తేదిల్లో మధ్యాహ్నభోజన సమయంలో నిరసన వ్యక్తం చేయాలనా న్నరు. 17వ తేది తాలూక స్థాయిలో ర్యాలీ చేసి ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. 20వ తేది జిల్లా కేంద్రాల్లో ర్యాలీ నిర్వహించి ధర్నా చేయాలన్నారు. అలాగే 21వ తేది నుండి 24వ తేది వరకు రాష్ట్ర నాయకులు జిల్లాల్లో తిరుగుతూ ఉద్యమ కార్యచరణను ఉధృతం చేయుటకు మోటివేషన్ చేస్తారన్నారు. 27న ఛలో అసెంబ్లీ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

## అభివృద్ధి లేని మండలంగా హాలహర్వి



**హాలహర్వి,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** అభివృద్ధి లేని మండలంగా హాలహర్వి మండలం ఉందని కాంగ్రెస్ పార్టీ డిసిసి ఉపాధ్యక్షుడు మహేంద్రనాయుడు అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ డిసిసి ఉపాధ్యక్షుడు మహేంద్రనాయుడు మండల పరిధిలోని మాచనూరు, హాలహర్వి, చింతకుంట, మల్లికార్జున, చాకిబండ, గూళ్యం, వచ్చర్లవల్లె దాదాపు 20గ్రామాల్లో ప్రజలు, రైతులను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులే హాలహర్వి మండలంలో కనిపిస్తున్నాయన్నారు. ఈ ప్రభుత్వం కేవలం హాలహర్వి మండల ప్రజలను ఓటు బ్యాంకుగానే చూస్తుంది కానీ మండలంలోని వేదావతి ప్రాజెక్టును పూర్తి చేసి ఉంటే మండలంలో పంటలు సస్యశ్యామలంగా ఉండేవన్నారు. రైతులు ఆనందంగా ఉండే వారన్నారు. ఇప్పటికైనా కరువు మండలాలకు ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈవిఎం పనితీరుపై బిఎల్‌ఓలకు అవగాహన

**ఆదోని రూరల్,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** ఈవిఎం యంత్రాల పనితీరుపై బిఎల్‌ఓలు, సెక్టరల్ ఆఫీసర్లకు అవగాహన కల్పించినట్లు తహశీల్దార్ హసీనా సుల్తానా, డిఎల్‌పిఓ కార్యాలయ పరిపాలనాధికారి వీరభద్రప్పలు తెలిపారు. మంగళవారం కలెక్టర్, సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఈవిఎం యంత్రాల పనితీరుపై బిఎల్‌ఓలు, సెక్టరల్ ఆఫీసర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గంలో 256పోలింగ్ కేంద్రాలకు గాను విడతల వారిగా 1వ పోలింగ్ కేంద్రం నుండి 46వ పోలింగ్ కేంద్రంలో ఉన్న బిఎల్‌ఓలకు మరియు సెక్టరల్ ఆఫీసర్లకు ఈవిఎం యంత్రాలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ల పనితీరుపై అవగాహన కల్పించామన్నారు. ఎన్నికల్లో ఓటర్లు తడబాటుకు గురికాకుండ యంత్రాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇందుకోసం డెమో ప్రదర్శనలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓ/ఎలక్షన్ ఉప తహశీల్దార్ ఈజాజ్ అహ్మద్, ఎలక్షన్ సీనియర్ సహాయకులు కాసీం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### సర్పంచ్ కృషితో అభివద్ది పథంలో దూసుకెళుతున్న

# బిజినవేముల గ్రామం





## రూ. 3.15 కోట్లతో అభివృద్ధి పనులు

**నందికొట్కూరు,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** సర్పంచ్ జి,రవియాదవ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బిజినవేముల గ్రామం అభివృద్ధి పథంలో దూసుకెళుతున్నది. ఎలాంటి అభివృద్ధికి నోచుకొని గ్రామాన్ని నూతనంగా సర్పంచ్ భాధ్యతలు చేపట్టిన రవి అభివృద్దే శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి సహకారంతో గ్రామంలో రూ.43.50లక్షలతో సచివాలయ భవనం, రూ.23.94 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ.20.80లక్షలతో హెల్త్ క్లినిక్, రూ.40లక్షలతో జడ్.పి.హైస్కూల్ కాంపౌండ్ వాల్, రూ.42 లక్షలతో జడ్పీ హైస్కూల్ అభివృద్ధి, రూ.12 లక్షలతో ఉర్దు స్కూల్ అభివృద్ధి, రూ.18లక్షలతో యం.పి.పి.స్కూల్, రూ.50లక్షలతో జల్‌జీవన్ మిషన్ త్రాగు నీటి ఐపులైన్లు, రూ.55 లక్షలతో సి.సి.రోడ్లు, కల్వర్ట్స్, రూ.10లక్షలతో కాంక్రీట్ డ్రైన్ పనులు చేపట్టినట్లుగా సర్పంచ్ తెలిపారు. ఎంతో కాలంగా అభివృద్ధికి నోచుకోని గ్రామానికి నేడు మహర్ధశ కలిగిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిధుల కొరత ఉన్న సర్పంచ్ వెనుకడుగు వేయకుండా వచ్చిన అవకాశాలను వదలకుండా బైరెడ్డి సిద్దార్థరెడ్డి అండదండలతో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసే అవకాశం వచ్చిందని, అంతే కాకుండా పార్టీ బలోపేతం చేసేందుకు నాకు వైకాపా మండల పార్టీ కన్వీనర్‌గా నియామకం జరిగిందని సర్పంచ్ తెలిపారు.

**నేడే అభివద్ది పనులకు ప్రారంభోత్సవం :** రూ. 3.15 కోట్లతో గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను 14వ తేదీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డా.దారా సుధీర్ ప్రారంభిస్తారని వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్ తెలిపారు.

## జెఈఈ-2024 మెయిన్స్ మొదటి సెషన్స్ ఫలితాల్లో కర్నూలు ఎస్ఆర్ రెసిడెన్షియల్ విద్యార్థుల విజయకేతనం



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** మంగళవారం విడుదలైన జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఎస్ఆర్ రెసిడెన్షియల్ విద్యార్థులతో అధ్బుతమైన ప్రతిభతో ఎస్ఆర్ విద్యార్థులకు మరెవరు సాటిలేరని మరోసారి నిరూపించారని ఎస్ఆర్ కళాశాల జోనల్ ఇంచార్జీ టి రఘువీర్ తెలిపారు. తమ విద్యార్థులు గ్రామీణస్థాయి స్కూల్‌లో చదివి మా కళాశాల యందు ఇంటర్మీడియట్ కోసం జాయిన్ కాగ ఈ విద్యార్థుల యొక్క బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి టౌన్ పిల్లలతో సమానంగా ధీటుగా తీర్చిదిద్దడం ఎస్ఆర్ కళాశాల యొక్క ప్రత్యేకత అన్నారు. విద్యారుల యొక్క జేఈఈ మెయిన్స్ ఫస్ట్ సెషన్స్‌లో సూరపురెడ్డి బద్రినాథ్ 98 శాతం, బత్తుల రాజేష్ 98.01 శాతం, ప్రహ్లాదరెడ్డి 96.87 శాతం, తేజేశ్వర కార్తికేయ 96.23 శాతం, సాయి తేజశ్రీ 95.9 శాతం, కె హన్సిక 94.60 శాతం, ఎం చరణ్‌తేజ్ 93.69 శాతం, బి సాయి సృజన్ 92.36 శాతం, జయరంగారెడ్డి 92.02 శాతం ఇలాంటి ఎన్నో ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. ఈఫలితాలు కేవలం కర్నూలు హాస్టల్ విద్యార్థుల నుండి సాధించామని ఈఫలితాలు సాధించిన విద్యారులను కళాశాల జోనల్ ఇంచార్జీ అభినందించారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు



**హొళగుంద,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ పెద్దయ్యనాయుడు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నెరణికి కొండల్లో 600లీటర్ల బెల్లం ఊట, 5లీటర్ల నాటుసారాను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలాగే గ్రామాల్లో ఎవరైనా నాటుసారా విక్రయించినా, తయారు చేసినా తమకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రశాంతమైన గ్రామాల్లో ఎవరైనా గొడవలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. గ్రామస్తులు అన్నదమ్ముల వలె కలిసి మెలసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది షేక్షావలి, వేణుగోపాల్, రాజగోపాల్ తదితరులున్నారు.

## సిఎం హామీల అమలు అతిపెద్ద బూటకం

:-టిడిపి నియోజకవర్గ నాయకులు రాఘవేంద్రరెడ్డి



**మాధవరం(మంత్రాలయం), ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెబుతున్న 99 శాతం హామీల అమలు అతిపెద్ద బూటకమనిటిడిపి నియోజకవర్గ నాయకులు రాఘవేంద్రరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వారి నివాసంలో ఆయన మాట్లాడుతూ అబద్దాలు, అసత్యాలతో సిఎం జగన్ ప్రజలను మోసం చేస్తున్నాడన్నారు. జగన్ ప్రజలకు ఇచ్చిన సుమారు 730 హామీల్లో కేవలం 21 శాతం మాత్రమే అమలు చేశాడన్నారు. మరోరెండు నెలల్లో ప్రజలు జగన్‌కు వ్యతిరేక తీర్పు ఇస్తున్నారన్నారు. ఇసుక మాఫియాకు అడ్డూ అదుపు లేదన్నారు. మద్య నిషేధం హామీని అటకెక్కించారన్నారు. మద్యం అమ్మకాలపై రూ.25 వేలకోట్లు అప్పులు తెచ్చారన్నారు. జాబ్ క్యాలెండర్ హామీని నెరవేర్చలేదన్నారు. నిత్యవసర ధరలు పెంచడం, సిపిఎస్ రద్దును మరవడం, ప్రత్యేక హోదా సాధించకపోవడం తదితర హామీలను గాలికి వదిలేశాడన్నారు. కావున రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.

## బొమ్మిరెడ్డిపల్లిలో ద్వాదశ జ్యోతిర్లింగాల మహాపూజ



**వెల్దుర్తి, ఫిబ్రవరి13,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బొమ్మిరెడ్డి పల్లిలోని శ్రీ అన్నపూర్ణ సమేత భీమలింగేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ఆలయ శాశ్వత సేవకులు పూడూరు నాగేశ్వరమ్మ లక్ష్మీరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ద్వాదశ జ్యోతిర్లింగాల మహాపూజ కార్యక్రమం ఆధ్యాత్మిక గురువుల అర్చకత్వమున శివస్వాముల బృందంతో కలిసి నిర్వహించారు. స్వామి వారికి మెట్లపూజ, అభిషేకం, కుంకుమార్చన జరిపించారు. ఈ సందర్భంగా గురువులు శివయ్య, శివశంకరయ్య, వినోద్‌కుమార్, మహేశ్వరస్వామి, కేదారం కిరణ్‌కుమార్‌లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి, పాపభీతితో జీవనం సాగించాలన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు, శివస్వాములకు లక్ష్మీరెడ్డి దంపతులు అన్నదానంను ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, శివస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల్లో మహిళల కోసం జననీ మాక్స్ లిమిటెడట ప్రారంబము



**నంద్యాల, పిబ్రవరి 13ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల పట్టణంలోని మహిళల కోసం నూతనముగా జననీ మాక్స్ లిమిటెడ్ బ్యాంకు సీఈఓ రమణ మంగళ వారము మధ్యహ్నము ప్రారంబించారు. పట్టణములోకి సాయిబాబా నగరు కెబియస్ కాలనీ ముందు ఈ బ్యాంకు లాంచనముగా ప్రారంబించారు. ఈసందర్భముగా సిఈఓ రమణ మాట్లాడుతూ జననీ మాక్స్ యందు రోజువారి పొదుపులు, నెలవారి పొదుపులు చేసుకున్న వారికి 12శాతము అనగా రూపాయ పొదుపు పై వడ్డీ ఇవ్వడము జరుగుతుందని చెప్పారు. అలాగే పొదుపులపై మూడు రెట్లు అప్పు సౌకర్యము ఉందని చెప్పారు. ఎఫ్డిలు, అర్డిలకు 9నుండి 12శాతము వడ్డీ లబిస్తుందని అయన చెప్పారు. గత 5 సంవత్సరాలుగా కోవెలకుంట్ల, ఆళ్లగడ్డ, చాగలమర్రి పట్టణాల్లో ద్విగిజయము జననీ బ్యాంకులు నడుస్తున్నాయని చెప్పారు.

## ప్రత్యేక కౌన్సిల్ సమావేషము ఉలక్కేనా ?



**నంద్యాల,పిబ్రవరి 13,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల, మున్సిపాల్టిలో జరుగుతున్న అంతా గోప్యము ప్రత్యేక సమావేషముల ఏర్పాటు చేసి అంతా గోప్యాలపై శ్వేత ప త్రము విడుదల చేయాలనే మాజీ చైర్మన్ దేశం సులోచన ప్రశ్నలకు సమాదానాలు ఇక లేనట్లేనా?అంటు జనము ప్రశ్నిస్తున్నారు. జనవరి 31వ తేదిన నంద్యాల మున్సిపాల్టి కౌన్సిల్ సభ నిర్వహించారు. ఇందులో మున్సిపాల్టిలో జరుగుతున్న అవకతవకలపై శ్వేత పత్రము విడుదల చేయాలని ప్రస్తు కౌన్సులర్ మాజీచైర్మన్ అయిన దేశం సులోచన పట్టుపట్టారు. దీనిక స్పందించిన చైర్మన్ మాబున్నీసా మీరు కోరిన విదముగా ఏర్పాటు చేస్తామని చెప్పారు అయితే సభ జరిగి నేటికి 14 రోజులు గడిచిన కూడా అ ఊసే కనిపించడము లేదు. దీనికి తోడు కమీషనరు బదలీ కూడా అయ్యాడు, కాని శ్వేత ప త్రము మాట గాని ప్రత్యేక సమావేషము అనే మాట ఎక్కడ వినిపించడడము లేదు. నాటి సమావేషములో ఏడాదిగా బ్లీచింగ్ పొందరు కొన్న విషయము కౌన్సిల్ దృష్టికి ఎందుకు తీసుకుని రాకుండా వున్నారు. ఎంత కొనా న్నరు. ఎక్కడ కొన్నారు. బ్లీచింగ్ పొందరు కొన్న విషయం ఇప్పటి వరకు కౌన్సిల్ దృష్టికి రాకుండా అంతా రహస్యంగా గోప్యంగా ఎలా ఉంచారు బిల్లులు ఎంత డ్రా చేశారు. టెండరు లేకుండా బ్లీచింగ్ పొందరు కొనవచ్చునా?దానికి అయిన బిల్లు డ్రా చేయవచ్చునా?శానిటేషన్ సిబ్బందికి అవసరమైన చెప్పులు, అయిల్, సబ్బులు ఉందుకు ఇవ్వడము లేదు? శానిటేషన్ సిబ్బంది అంటే ఎందుకు చిన్న చూపు అరోగ్య సురక్షకు ప్రభుత్వం 4లక్షలు మంజూరు చేస్తే 25నుండి 30లక్షలు డ్రా ఈ చేసే ప్రయత్నాలు చేస్తున్ననట్లు తెలియ వచ్చింది. అట్లు ఎలా డ్రా చేస్తారు. గతంలో కూడా అరోగ్య సురక్షకు 16లక్షలు టెండరు లేకుండా ఎలా చేశారు. అరోగ్య సురక్షకు ఎక్కడెక్కడ ఎంత ఖర్చు పెట్టింది పూర్తి వివరాలతో శ్వేత పత్రమువిడదుల చేయాలని అమె కౌన్సిల్‌లో పట్టుపట్టారు. ఇలా సాక్షత్తు మాజీ చైర్మన్ అడిగిన నేటికి సమాదానాలు లేకు అంటే ప్రత్యేక సమావేషము ఉలక్కేనా, శ్వేతపత్రాలను కాకులు ఎత్తుకుని వెల్లాయా? మాజీ చైర్మన్ ప్రస్తుత కౌన్సిల్ సభ్యురాలు అడిగిన వాటిని 14 రోజులు గడిచిన సమాదానాలు లేవంటే ఇక్కడ అవినీతి జరిగిందన్న మాటా? ఇప్పటికైన జరిగిన విషయాలను ప్రత్యేక సమావేషము ఏర్పాటు చేసి సభ ముందు ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు ; ఎస్ఐ



**గడివేముల, ఫిబ్రవరి13, ప్రభాతవార ;** నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య ఆటో డ్రైవర్‌లకు సూచించారు. ఈ మేరకు మంగళవారం రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా గడివేముల మండలంలోని ఆటో డ్రైవర్లతో ఎస్ఐ సమావేశం ఏర్పాటు చేశారు. డ్రైవంగ్ లైసెన్సు కలిగి ఉండాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించరాదని, వాహనాలకు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. ఆటోలు నడుపుతూ సెల్‌ఫోన్‌లో మాట్లాడకూడదని కౌన్సెలింగ్ ఇచ్చారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంది - ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి



**బేతంచెర్ల, ఫిబ్రవరి13, ప్రభాతవార్త:** పొదుపు మహిళలకు ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బాబుల్‌రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డిలు అన్నారు. మంగళవారం స్థానిక షిరిడి సాయిబాబా ఫంక్షన్ హాల్ నందు ఇన్‌చార్జ్ ఏపీఎం, ఏసీ రామాంజనేయులు, ఎంపిడివో రవిప్రసాద్‌ల అధ్యక్షతన ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా ముందుగా మహిళలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో 7543 మంది మహిళలకు రూ.4.88కోట్లు ఆసరా పథకం నాలుగవ విడత ద్వారా అందించడం జరిగిందన్నారు. నాడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలుగు విడతల కింద ఆసరా అందిస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం జరిగిందన్నారు. ఇదేకాక అక్కాచెల్లెమ్మల కోసం అన్ని రకాల హామీలను ప్రస్తుత ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలన్ని కేవలం నోటి మాటలకే పరిమితంకాగా నేడు వందశాతం హామీలను నెరవేర్చిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కిందని వారన్నారు. ఇక మండలంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అనేక శాశ్వత అభివృద్ధి పనులను చేయడం జరిగిందన్నారు. ఎన్నడులేని విధంగా విద్యా సంస్థలు, గోరుకల్లు రిజర్వాయర్ నుండి తాగునీటి సరఫరా, పీహెచ్‌సీ ఆసుపత్రి నుండి సీహెచ్‌సీ మార్చడం జరిగిందన్నారు. అలాగే దేశంలో ఎక్కడాలేని విధంగా కేవలం నియోజకవర్గంలో ప్రారంభమై నియోజకవర్గంలోనే ముగిసేటటువంటి జాతీయ రహదారిని మంజూరు చేయించి పనులు ప్రారంభించిన ఘనత ఆర్థిక మంత్రికే దక్కిందన్నారు. ఇలా అన్ని రంగాల అభివృద్ధిని అందించిన ఆర్థిక మంత్రితోపాటు ప్రభుత్వాన్ని రాబోవు ఎన్నికల్లో ఆశీర్వదించాలని వారు కోరారు. అయితే ఆసరా చెక్కుల కోసం గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చిన మహిళలకు వసతులు లేకపోవడంతో చంటిపిల్లలతో ఫంక్షన్‌హాల్ ఆరుబయటనే మహిళలు నిలిచి ఉండి ఇబ్బందులకు గురయ్యారు.

## జేఈఈ ఫలితాల్లో రావూస్ కళాశాల ప్రభంజనం



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా మంగళవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్ ఫలితాల్లో జిల్లాలోని రావూస్ కళాశాల అత్యధిక ఫలితాలు సాధించి విజయఢంకా మోగించిందని కళాశాలల చైర్మన్ ఎంవి అప్పారావు, డైరెక్టరు మోనిచంద్రలు తెలిపారు. కళాశాలలో వారు మాట్లాడుతూ విద్యార్థులు అద్బుతమైన ఫలితాలు సాధించారన్నారు. కార్తీకేయ శర్మ 97.38, విష్ణుప్రియ 90.336, సౌజన్య 89.129, పద్మావతి 88.498, శ్రీరంగభరత్ 83.972, శ్రావ్య 83.696, సమీరా 83.647, చిన్న మౌలాలి 83.355, సత్య మహేశ్వరీ 81.957, నందకిశోర్ 81.039 శాతంతో ఫలితాలు సాధించారని పేర్కొన్నారు. ఇంతటి ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రొద్ద సుంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## 16న రవాణా రంగ సమ్మెను జయప్రదం చేయండి



**ఆస్పరి, ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** ఈ నెల 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే రోడ్డు రవాణా సమ్మెను జయప్రదం చేయాలని ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి హనుమంతులు పిలుపునిచ్చారు. సిఐటియు ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఫిబ్రవరి 13న ప్రచార జాత నిర్వహించడం జరిగింది. ఈ ప్రచార జాత మంగళవారం ఆస్పరి చౌరస్తాకు చేరుకుంది. జీపుజాత బాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు రవాణా బిల్లు పార్లమెంట్‌లో చట్టం తేవడం వల్ల ట్రాన్స్‌పోర్టు రంగం తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. ఎన్నోఏళ్లుగా సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను కాలరాశారని ఆరోపించారు. ఏమి జరిగినా డ్రైవరే బాధితుడని చార్జ్ షీటు దాఖలవుతుందని శిక్షలు కూడా పడుతున్నాయన్నారు. ప్రమాదాలకు అసలు కారణాలు పరిశీలించి సమస్యను పరిష్కరించాలన్నారు. ప్రజలకు రహదారి భద్రత నియమాల పట్ల అవగాహన కల్పించేలా ప్రభుత్వం దృష్టి సారించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే రోడ్డు రవాణా రంగం కార్మికులపై వేలాది కోట్ల భారం మోపారన్నారు. కావున ఈ నెల 16న జరిగే రోడ్డు రవాణా సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల కార్యదర్శి రంగస్వామి, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రవి, ఆటోయూనియన్ నాయకులు బలరాం, రమేష్, డివైఎఫ్ఐ నాయకులు నరేంద్ర, మల్లి, ఈరన్న, కైరు ప్పుల రామాంజనేయులు, శివ తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడు తల్లిదండ్రుల చెంతకు....



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి13, ప్రభాతవార్త;** ఆదోని రైలే వ్స్టేషన్‌లో తప్పిపోయిన బాలుడిని మంగళవారం ఆదోని రైలే వ్ ఎస్ఐ గోపాల్ తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆదోని రైలే వ్స్టే షన్‌లో మంగళవారం ఉదయం ఒంటరిగా ఏడుస్తు న్న నాలుగేళ్ల బాలుడిని రైలే వ్ ఎస్ఐ గోపాల్, సిబ్బం ది షేక్షావలి, మహిళా కానిస్టేబుల్ నాగరత్న, కూలీ పోర్టర్ వీరేష్, రాజు వివరాలను అడిగి తెలు సుకున్నారు. ఆ బాలుడి పేరు సందీప్, కౌడల్‌పేట, ఆదోని అని చెప్పాడని, తర్వాత విచారించగా బాలుడి తండ్రి బోయ మురళీకృష్ణను పిలిపించి బాలుడిని అప్పగించారు. దీంతో బాలుడి తండ్రి సంతోషం వ్యక్తం చేస్తూ రైలే వ్ ఎస్ఐ, పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అటల్ టెంకరింగ్ ల్యాబ్ ప్రారంభం



**మిడుతూరు, ఫిబ్రవరి13, ప్రభాతవార్త;** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మిడుతూరు గ్రామంలో అటల్ టెంకరింగ్ ల్యాబ్ (ఏటీఎల్)ను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి, ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, వైస్ సర్పంచ్ లోకేశ్వరరెడ్డి, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ ఓబులేష్, గ్రామపెద్దలు శివనారాయణరెడ్డి, ఎంఈఓ రామిరెడ్డి హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. హెచ్ఎం సాయి, తిమ్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జెడ్పీటీసీ మాట్లాడుతూ ఈ అటల్ టెంకరింగ్ ల్యాబ్ విద్యార్థుల్లో దాగి ఉన్న అంతర్గత నైపుణ్యాలను వెలికి తీయడానికి దోహదపడుతాయని చెప్పారు. విద్యార్థులు ఈ ల్యాబ్‌ను సద్వినియోగం చేసుకొని భవిష్యత్ మంచి శాస్త్రవేత్తలుగా ఎదిగి భారతదేశంలో నూతన ఆవిష్కరణలకు తోడ్పడాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పాల్గొన్న పెద్దలు విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోసల్ సీఈఓ ఫయాజ్ మాట్లాడుతూ విద్యార్థులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## శనగల బసవన్న స్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి13, ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది. ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్విహించడం జరిగింది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజను జరిపించబడింది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్దజలంతో అభిషేకం నిర్వహించారు.

